క్లుప్తంగా

కృత్రిమ కాలు ఏర్పాటుకు సహకారం


కృత్రిమ కాలుతో పద్మ

పాల్వంచ: పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగుకు చెందిన బైరీ పద్మ అనారోగ్య సమస్యల కారణంగా కొన్నేళ్ల క్రితం తన కుడికాలును తొలగించారు. కాలు లేక ఇబ్బందులు పడుతుండటంతో కృత్రిమ కాలు కోసం ఆలయ ఫౌండేషన్ సభ్యులు పొదిల రాజారామ్, కీర్తి నాగర్జున సంప్రదించింది. దీంతో వారి ఆధ్వర్యంలో ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, దరాబాద్‌లోని మహావీర్ సంస్థాన్ సహకారంతో కృత్రిమ కాలు ఉచితంగా పెట్టించారు. కృత్రిక కాలు ఏర్పాటుకు సహకరించిన ఐఎస్ఎస్ అధికారి నరహరి, ఆలయ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది.

దుప్పట్లు పంపిణీ


దుప్పట్లతో విద్యార్థులు

పాల్వంచ: గ్రేస్ సోషల్ సర్వీస్ ఖమ్మం ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, సబ్బులు, గిఫ్ట్ ప్యాక్‌లను పంపిణీ చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట ప్రాథమికోన్నత పాఠశాలలో పాలకోయతండా, జగ్గుతండా, శేఖరం బంజర, గాంధీనగర్, పాత పాల్వంచ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఎంఈఓ శ్రీరాంమూర్తి చేతులు మీదుగా పంపిణీ చేశారు. మండల రీసోర్స్ పర్సన్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు: మండలంలోని భేతాళపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బొడ్డు కృష్ణయ్య బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ గ్రామానికి వెళ్లి భౌతికాయాన్ని చూసి కంటతడి పెట్టారు. గురువారం కృష్ణయ్య భౌతికాయాన్ని నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి, పూలామాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణయ్యకు సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీపీ లావుడ్యా సోనీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ నాయక్, సీపీఐ జిల్లా నాయకులు చంద్ర నరేంద్రకుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సీపీఎం(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, మండల కార్యదర్శి బానోత్ ధర్మా, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్‌రావు, నాయకులు లకావత్ గిరిబాబు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

పాల్వంచ: అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఈ మేరకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని శివనగర్ ఏరియాలో అక్రమంగా ఇసుకను పెద్ద ఎత్తున డంప్ చేసినట్లు సమాచారంతో తహశీల్దార్ నాగరాజు ఆదేశాల మేరకు పట్టణ ఆర్ఐ రవికుమార్, రూరల్ ఆర్ఐ హచ్చాలు సందర్శించి ఇసుకను సీజ్ చేశారు. అనంతరం సుమారు రెండు లారీల ఇసుకను లారీల్లో ఎత్తించి తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్టు ఆర్ఐ తెలిపారు. ఇసుక ఎవరిదని ఇంకా తెలియాల్సి ఉందన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

జూలూరుపాడు: స్థానిక ఉప మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా మార్చాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు మండలకేంద్రలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుత ఉప మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు లేక రైతులు, హమాలీలు ఇబ్బంది పడుతున్నారని, ప్రతీ ఏడాది కోట్లాది రూపాయాలు ఆదాయం వస్తున్నా ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పట్టించుకోవడం లేదని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాటోత్ కృష్ణ, మండల కార్యదర్శి బానోత్ ధర్మా, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వై గోపాల్‌రావు, రాజశేఖర్, బచ్చల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన ప్రారంభం..

- ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు
- అర్జిలతో పోటెత్తిన జనం
- పలు చోట్ల దరఖాస్తులు సరిపోక ఇబ్బంది


టేకులపల్లి: చింతలంకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకయ్య


చుంచుపల్లి: అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాంబశివరావు

ఇల్లెందు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల అమలుకు ఏర్పాటు చేసిన ప్రజా పరిపాలన గ్రామసభలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ప్రజలు వెల్లువలా దరఖాస్తులు అందజేశారు. ఇల్లెందు పట్టణంలోని 1వ వార్డు సత్యనారాయణపురం, 19వ వార్డు గర్ల్స్ హైస్కూల్, 20వ వార్డు స్టేషన్ బస్తీలో జరిగిన గ్రామసభలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ నవీన్ గ్రామసభలు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్‌లు వారా రవి, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మీ, కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుషావళీ, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు దొడ్డా డానియేల్, వెంకన్న, లాలు మియా, మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

చుంచుపల్లి: చుంచుపల్లి మండలం ఎస్‌కే.నగర్ బాదావత్ తండా గ్రామపంచాయతీలో జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన ఈసభలో జెడ్పీ సీఈఓ విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపీఓ సత్యనారాయణ, డీఎస్పీ రహమాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, అధికారులు పాల్గొన్నారు.

మండలం వెంకటేశ్వర కాలనీలో గ్రామసభకు జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రరావు హాజరై అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఎంపీపీ బాదావత్ శాంతి, సర్పంచ్ తేజావత్ రతన్, వార్డ్ మెంబర్ నాగుల్ మీరా, ఎంపీడీఓ ఎ.మంగమ్మ, సీఐ పెద్దన్న కుమార్, ఎస్ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు..

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలోని 25వ వార్డులో ఆర్డీఓ శిరీష ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి, కేంద్రానికి వచ్చిన ప్రజలకు దరఖాస్తులను పంపిణీ చేశారు. డీఎస్పీ రహమాన్, పట్టణ స్పెషల్ అధికారి, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వార్డు కౌన్సిలర్ సాబేరాబేగం, నోడల్ అధికారులు, టీం లీడర్లు, నాయకులు మహ్మద్ యూసఫ్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని ధనియాలపాడు, సీఎస్పీబస్తీ గ్రామపంచాయతీల పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. అంతకుముందు జెడ్పీ సీఈవో విద్యాలత గ్రామసభను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ కృష్ణప్రసాద్, రాము, పూనెం సురేందర్ పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఐదు గ్రామ పంచాయతీలో ప్రజా పరిపాలన గ్రామ సభలు ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్ మనోహర్‌లు పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ కెవిఆర్‌కె ప్రసాద్, ఎంపీవో మన్నెశ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో ఆర్డీఓ శిరీష పరిశీలించారు. సర్పంచ్ చంద్రశేఖర్ ఆర్ఐ రాంబాబు, శ్రీనగర్ కాలనీ ఉప సర్పంచ్ లఘడపాటి రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

పాల్వంచ: పట్టణంలోని 24 వార్డులు, మండలంలోని పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరారు. మున్సిపల్ కమిషనర్ ఎ.స్వామి సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు, డీఈ మురళీ, సిబ్బంది పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలో అనంతారం, నల్లబండబోడు, శంభునిగూడెం, గురువాగుతండాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎస్సై పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శారద, ఏఓ ఎస్.రఘుదీపిక, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజశ్వని, ఎంపీఓ తులసిరామ్, ఐటీడీఏ ఏఈ మీనా, సెర్ప్ ఏపీఎం సత్యనారాయణరాజు, సర్పంచ్‌లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: మండలంలోని మంగపేటలో ఏఈ శివలాల్, మాలబంజరలో ఎంపీడీఓ టి.వెంకటలక్ష్మీ, కోమటిపల్లిలో తహసీల్దార్ జి.శిరీషల పర్యవేక్షణలో దరఖాస్తులు అందజేశారు. ప్రత్యేకాధికారి త్రినాథ్‌బాబు ఆయా కౌంటర్లను సందర్శించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు.

టేకులపల్లి: మండలంలోని మేళ్లమడుగు, ఎర్రాయిగూడెం, చింతలంక, శంభునిగూడెం, చుక్కాలబోడు, కొత్తతండా(జి)ల్లో గ్రామసభలు నిర్వహించారు. చింతలంకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరుకాగా డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, స్పెషల్ ఆఫీసర్ విజేత, ఎంపీడీవో కోట వీరబాబు, ఏటీడీవో రూపాదేవి,తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీఓ జేఎల్‌జీ గాంధీ, ఏఓ అన్నపూర్ణ, ఏఈలు నవీన్, రాంబాబు, సీత, సర్పంచ్ భూక్య రతన్, ఎంపీటీసీ భూక్య శంకర్, ఏపీఎం రవికుమార్, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పాల్వంచ: దరఖాస్తుల కోసం బారులుతీరిన ప్రజలు


ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ విద్యాలత


కొత్తగూడెం అర్బన్: ప్రజలకు దరఖాస్తులు అందజేస్తున్న అధికారులు


సుజాతనగర్: కోమటిపల్లిలో..


ఇల్లెందు: దరఖాస్తులు పూరిస్తున్న ఆర్పీలు


జూలూరుపాడు: అనంతారంలో దరఖాస్తుల రశీదు చూపిస్తున్న ప్రజలు


కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని పాలకేంద్రంలో..

పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా



నా భర్తను కోల్పోయి నాలుగేళ్లు గడుస్తోంది. పిల్లలను రెక్కల కష్టంతో పోషించుకుంటున్నా. ప్రభుత్వం సాయం చేస్తుందని గతంలో రెండు సార్లు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా. కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటితోపాటు వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా..

– బుర్ర ముత్తమ్మ, పోచారంతండా, ఇల్లెందు మండలం

ఏడేళ్లుగా ఎదురు చూస్తున్నా..



రేషన్‌కార్డు, పింఛన్ కోసం ఏడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. ఇప్పటి వరకు రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నా ఇవ్వనేలేదు. ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇంటితోపాటు రేషన్ కార్డు, పింఛన్‌కు దరఖాస్తు చేసుకున్నా.

– దిబ్బ సోమరాజు, స్టాఫ్‌ఫిట్ బస్తీ, ఇల్లెందు

ఇల్లు కావాలని..



నాకున్న సొంత స్థలంలో రేకులషెడ్డు వేసుకొని నివసిస్తున్నా. వర్షాకాలం, చలికాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నాను. ఎప్పటి నుంచో సొంత ఇల్లు కావాలని ఎదురు చూస్తున్నా. అధికారులు నాకు ఇల్లు మంజూరు చేయాలి.

– గుగులోత్ దేవి, కోమటిపల్లి, సుజాతనగర్ మండలం

గ్యాస్ సబ్సిడీ కోసం..



పెరిగిన గ్యాస్ ధరలతో గ్యాస్ కొనేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నా. ప్రభుత్వం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తానని చెప్పింది. ఏడాదిలో నాలుగు లేదా ఐదు సిలిండర్లు అవసరం అవుతాయి. గ్యాస్‌తో పాటు ఇంటి కోసం కూడా దరఖాస్తు చేశాను.

– భూక్యా పద్మ, కోమటిపల్లి

రేషన్‌కార్డు కోసం దరఖాస్తు



ఎప్పటి నుంచో రేషన్ కార్డు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాను. రేషన్ కార్డులు లేనివారు కూడా దరఖాస్తు చేయొచ్చని తెలిసింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాను.

– రూపావత్ బాలు, మాలబంజర, సుజాతనగర్ మండలం

దివ్యాంగులకు చేయూతనివ్వాలి


పిల్లలతో విద్యాశాఖ అధికారులు

కొత్తగూడెంఅర్బన్: దివ్యాంగులకు చేయూతనివ్వాలని జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రభుత్వ పాఠశాల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం ఆలింకో సంస్థ-సమగ్ర శిక్ష ద్వారా మంజూరు చేసిన ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సీపీ చైర్స్, వినికిడి యంత్రాలు, రోలెటర్స్ తదితర పరికరాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ మేరకు సైదులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యను అభ్యసించేలా అందరూ చేయూత నివ్వాలని, వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఆత్మ విశ్వాసంతో ఎదిగేందుకు, వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకొనేలా ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు, చిత్ర లేఖనం, వ్యాస రచన వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందింజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ.నాగరాజ శేఖర్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ జె. అన్నామణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీనా.బీ, మండలం ఐఈఆర్‌పీ జె. శ్రీరామ్, పి.సిద్ధయ్య, ఆర్. సంతోష్, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

జూలూరుపాడు: అంగన్‌వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ చండ్రుగొండ ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్.నిర్మల జ్యోతి అన్నారు. గురువారం జేత్యాతండా, గురువాగుతండా అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ నిర్మల జ్యోతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిష్టర్లు, స్టాక్ వివరాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరిచి ఉంచాలన్నారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎం.లక్ష్మీ, శంకుతల, టీచర్లు జ్యోతి, శారద, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న మేనేజర్ ప్రవీణ్

సుజాతనగర్: అనారోగ్యంతో మృతి చెందిన ఓ బాధిత కుటుంబానికి పీఎంజేజేబీవై నుండి మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను ఏపీజీవీబీ మేనేజర్ ప్రవీణ్ గురువారం అందజేశారు. మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామానికి చెందిన కస్నబోయిన ఇందిరమ్మ స్థానిక ఏపీజీవీబీలో ఏడాదికి రూ.420 చొప్పున ఇన్సూరెన్స్ చెల్లించంది. గతేడాది ఆమె అనారోగ్యంతో మృతి చెందింది. ఈ నేపథ్యంలో మృతురాలు పేరుమీద మంజూరైన చెక్‌ను ఆమె భర్త కొమరయ్యకు బ్యాంకు మేనేజర్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతీ ఖాతాదారుడు ఇన్సూరెన్స్ చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సురేష్, క్యాషియర్ సంధ్యారాణి, సిబ్బంది గరికె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వసూళ్లు చేస్తే చర్యలు

సుజాతనగర్: మీ సేవా కేంద్రంలో ప్రభుత్వం సూచించిన ధరల కంటే అధికంగా వసూళ్లు చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జి.శిరీష హెచ్చరించారు. స్థానిక మీ సేవా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మీ సేవా కేంద్రాల్లో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ప్రజాపాలన దృష్ట్యా కొంతమంది ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకునేందుకు వస్తున్నారని, ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డులు అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

జీఎం ప్రసాద్‌కు సన్మానం


ప్రసాద్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్, తదితరులు

సింగరేణి(కొత్తగూడెం): కార్పొరేట్ ఏరియా పరిధిలోని జీఎం (ఈఅండ్ఎం) స్టోర్స్ ఎంజీ.ప్రసాద్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనుండగా గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వీకే ప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఎం.సుబ్బారావు, సుబ్బారావు, రాజు, వై.రఘు, రామిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన రంగాకిరణ్



చుంచుపల్లి: కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కెవి.రంగా కిరణ్ గురువారం హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ... వెంకటరమణారెడి గెలిచి తెలంగాణ వ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, నాయకుల్లోనూ నూతన ఉత్తేజాన్ని నింపారని అన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

సింగరేణి(కొత్తగూడెం): పాఠశాల స్థాయి విద్య ముఖ్యమైందని, ప్రతీ విద్యార్థి తన సామర్థ్యాలను పెంచేలా బోధన ఉండాలని ప్రధానోపాధ్యాయులు ప్రభు దయాల్ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో గురువారం కాంప్లెక్స్ రివ్యూ సమావేశం నిర్వహించారు. తొలి మెట్టు ప్రాథమిక విద్యా కార్యక్రమాలను విధిగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. వచ్చే నెల 4,5 తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో హెచ్‌లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆందోళన

సుజాతనగర్: ఆధార్ అప్డేట్ దృష్ట్యా సుజాతనగర్ మండల కేంద్రంలో అదనంగా ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో స్థానిక ఏపీజీవీబీ ఎదుట గురువారం వేర్వేరుగా ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నాయకులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యెర్రా కామేష్, సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులందరూ ఆధార్ సెంటర్ల వద్ద పడిగాపులు పడుతూ ఇబ్బందులు పడుతున్నారని, మార్పులు, చేర్పులకు రూ.50 తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మాలోత్ వీరా నాయక్, శ్యామ్, సన్నీ, తాళ్లూరి కళ్యాణ్‌రామ్, సిద్ధు, గండమల భాస్కర్, ఉడుగుల శ్రీకాంత్, బచ్చలకూర శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు అప్పగించిన బాధ్యతను విస్మరించం..


మాట్లాడుతున్న సాబీర్‌పాషా


మాట్లాడుతున్న త్యాగరాజన్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో ఏఐటీయూసీ పనిచేస్తుందని, సింగరేణి కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి పట్టం కట్టారని వారు అప్పగించిన బాధ్యతను విస్మరించమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. గురువారం పీవీకె-5షాఫ్ట్ గని ఆవరణలో జరిగిన ఫిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్‌ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. వట్టికొండ మల్లీఖార్జున్‌రావు, బందెల నర్సయ్య, గట్టయ్య, సియాద్రి నాగేశ్వరరావు, ఉమాయిన్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ పాల్గొన్నారు.

ఆదరించి గెలిపించినందుకు ధన్యవాదాలు..

సింగరేణి ఆరు ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీని ఆదరించి గెలిపించినందుకు ఆయూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రసిడెంట్ ఆల్బర్ట్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త గూడెం కార్పోరేట్ ఏరియా పరిధిలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని ఐఎన్‌టీయూసీ భవన్‌లో ఏర్పాటు చేసిన యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడగా బ్రాంచి సెక్రటరీ జే.రాజేశ్వరరావు, అశోక్, చీఫ్ ఆర్గనైజర్ రమణారెడ్డి, పిట్ సెక్రటరీ విశ్వేశ్వరావు, భిక్షపతి, శ్యాం, ఐలయ్య, రాజేశ్వరరావు, రామ్మూర్తి, దేవేందర్, రామారావు, శంకర్, సమ్మయ్య, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీని గెలిపించిన కార్మికులకు ఐఎన్‌టీయూసీ నాయకులు ఎండి.రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. ఏరియా వర్క్‌షాపు ఉద్యోగులను కలిసి వారికి ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


కొత్తగూడెంరూరల్: కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఇల్లెందులో ఎమ్మెల్యే కనకయ్య, తదితరులు..

కొత్తగూడెంరూరల్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తగూడెంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళీ పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి మాట్లాడారు. నాయకులు నాగేంద్రత్రివేది, చిన్ని, సుందర్‌లాల్‌కోరి, శివ, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ్ అగ్రర్వాల్, ముప్పారపు సోమిరెడ్డి , ఎండీ రజాక్, ప్రబాకర్, బాస్కర్, విజయేందర్, కనుకరాజు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యుడు జేబీ.శౌరీ కేక్ కట్ చేయగా నాయకులు అల్లాడి నరసింహారావు, మహ్మద్ గౌస్, గడ్డం రాజశేఖర్, షబానా, ఎలూరి రాందాస్, ఎలకపల్లి లక్ష్మయ్య గాండ్ల సురేష్, రేవు దామోదర్, జయప్రకాష్, కమల శ్రీను, దావుద్ పాల్గొన్నారు.

ఇల్లెందు: సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు ఉపయోగపడేలా కృషి చేసిన చరిత్ర కాంగ్రెస్‌దేనని, త్యాగాలు చేసిన చరిత్ర కూడా కాంగ్రెస్‌కే ఉందని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దొడ్డా డానియేల్ స్పష్టం చేశారు. గురువారం ఇల్లెందులో కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని కనకయ్య జెండాలను ఆవిష్కరించారు. పింగళి నరేష్, సుదర్శన్‌కోరీ, జాఫర్, జీవీ భద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టేకులపల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు జెండా ఎగురవేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సర్పంచ్‌లు బోడ నిరోషా, బోడ సరిత, పూనెం సురేందర్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. బోడు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జెండా ఎగురవేశారు. ఖాదర్‌బాబు, రవి, చంద్రశేఖర్, సాంబయ్య, సతీష్, సుధీర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. రాసమల్ల నర్సయ్య, నర్సింగ్ లక్ష్మయ్య, బండ్ల శ్రీనివాస్, లక్కినేని మురళి పాల్గొన్నారు.